# పథకాల అమలు తీరుపై కలెక్టర్ పరిశీలన

పాలకవీడు, డిసెంబర్ 14 : క్షేత్ర స్థాయిలో ప్రభుత్వ పథకాల అమలు తీరును కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ పరిశీలించారు. గురువారం మండల కేంద్రంలో విస్తృతంగా పర్యటించిన ఆయన పలు ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, రేషన్ దుకాణాలు, గ్రామ పంచాయతీని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తాసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాల్లో రికార్డులను పరిశీలించారు. భూ సమస్యలపై ఆరా తీశారు. ఆయా కార్యాలయాల్లో సిబ్బంది గైర్హాజరు వివరాలను పరిశీలించారు. ప్రాథమిక, ఉన్నత, కస్తూర్బా పాఠశాలలను తనిఖీ చేసిన ఆయన విద్యార్థులతో మాట్లాడి మధ్యాహ్న భోజనంపై ఆరా తీశారు. అలాగే తరగతి గదుల్లో విద్యార్థుల అభ్యసన, పఠనా సామర్థ్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా నైట్ వాచ్‌మెన్, ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు అవసరాన్ని ఆయా పాఠశాల హెచ్‌ఎంలు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా పరిష్కరించనున్నట్లు తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించి పౌష్టికాహారం అందజేతపై వివరాలు అడిగి చిన్నారుల బరువులను కొలిపించారు. రేషన్ దుకాణాన్ని తనిఖీ చేసి పంపిణీ వివరాలు పరిశీలించారు. గ్రామ పంచాయతీలో తనిఖీలు నిర్వహించి పారిశుధ్య చర్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ సంస్థలు, కార్యాలయాల్లో ప్రజలకు ఏ విధమైన సేవలు అందుతున్నాయో తెలుసుకునే ముఖ్య ఉద్దేశ్యంతో తనిఖీలు చేపడుతున్నట్లు తెలిపారు. అంతకు ముందు కలెక్టర్ జాన్‌పహాడ్ దర్గాలో సైదులు బాబా సమాధుల వద్ద ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ గోపాల్, తాసీల్దార్ శ్రీదేవి, ఎంపీడీఓ వెంకటాచారి, ఏపీఎం రాజు పాల్గొన్నారు.


పాలకవీడు తాసీల్దార్ కార్యాలయంలో రికార్డులను పరిశీలించి సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

### పనుల పురోగతిపై ఆరా

నేరేడుచర్ల : నేరేడుచర్ల తాసీల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ, మున్సిపల్, ఉపాధి హామీ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి షేక్.జావీద్‌ను రైతు బంధు నిధుల జమ వివరాలు, మున్సిపల్ కమిషనర్ నీలిగొండ వెంకటేశ్వర్లును పట్టణంలో జరుగుతున్న రోడ్ల విస్తరణ, సమీకృత మార్కెట్ నిర్మాణంపై ఆరా తీశారు. ఉపాధి హామీ ఏపీఓ శేఖర్‌ను గ్రామ నర్సరీల్లో పెంచుతున్న మొక్కల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో తాసీల్దార్ సైదులు, డిప్యూటీ తాసీల్దార్ స్రవంతి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్ జయబాబుపై అవిశ్వాసం

- కలెక్టరేట్‌లో కౌన్సిలర్ల దరఖాస్తు

నేరేడుచర్ల, డిసెంబర్ 14 : నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబుపై అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టాలని కోరుతూ పలువురు కౌన్సిలర్లు గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో కార్యాలయ సూపరింటెండెంట్ వాజిద్‌కు దరఖాస్తు అందజేశారు. మున్సిపాలిటీలో మొత్తం 15 మంది కౌన్సిలర్లు ఉండగా 10 మంది అవిశ్వాసానికి మద్దతు తెలుపుతు దరఖాస్తుపై సంతకాలు చేశారు. కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కొణతం చిన్న వెంకట్‌రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ కౌన్సిలర్లు రణపంగ నాగయ్య, నూకల సుగుణ, బచ్చలకూరి ప్రకాశ్, బైరెడ్డి జితేందర్‌రెడ్డి, కుంకు సులోచన, సీపీఎం కౌన్సిలర్ కొదమగుండ్ల సరితతో పాటు బీఆర్‌ఎస్‌కు చెందిన కౌన్సిలర్లు అలక సరిత, బానోతు లలిత, వేమూరి నాగవేణి సైతం అవిశ్వాసం పెట్టేందుకు మద్దుతు తెలిపారు. కలెక్టర్ ఆదేశాలు వచ్చిన అనంతరం నూతన చైర్మన్‌ను ఎన్నుకోనున్నట్లు కౌన్సిలర్లు తెలిపారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లుకు దరఖాస్తు అందజేశారు.


కలెక్టర్ కార్యాలయంలో కార్యాలయ సూపరింటెండెంట్ వాజిద్‌కు దరఖాస్తు అందజేస్తున్న కౌన్సిలర్లు

## ఆధార్ సేవలకు అధిక చార్జీలు వసూలు చేయొద్దు : తాసీల్దార్

మఠంపల్లి, డిసెంబర్ 14 : మీ సేవా, ఆధార్ సెంటర్, ఆన్‌లైన్ సెంటర్లలో ఆధార్ అప్‌డేట్ కోసం అధిక చార్జీలు వసూలు చేయొద్దని తాసీల్దార్ మంగా రాథోడ్ నిర్వాహకులు సూచించారు. గురువారం మండల కేంద్రంలోని మీ సేవా, ఆధార్ సెంటర్లను తనిఖీ చేసి సంబంధిత యజమానులకు సూచనలిచ్చారు. ఆధార్ అప్‌డేట్‌కు గడువును కేంద్ర ప్రభుత్వం మరో 3 నెలలు పొడిగించిందని తెలిపారు. సమస్యలుంటే సంబంధిత అధికారులకు లేదా యుఐడీఏఐ మెయిల్‌కు లేదా 1947 నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయొచ్చని పేర్కొన్నారు.


మఠంపల్లిలో మీ సేవా కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న తాసీల్దార్ మంగా రాథోడ్

## ఘనంగా బొడ్రాయి మహోత్సవం

నడిగూడెం, డిసెంబర్ 14 : మండలంలోని చాకిరాలలో గురువారం బొడ్రాయి ప్రతిష్ఠ మహోత్సవాన్ని గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. అభయాంజనేయ స్వామి, ధ్వజ స్తంభం, నాభి శిల, ముత్యాల పరమేశ్వరి అమ్మవారి విగ్రహాలను ఏర్పాటు చేశారు. ఎంపీపీ యాతాకుల జ్యోతీమధుబాబు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ వీరస్వామి, మొగలుగాని వెంకటేశ్వర్లు, అనీల్, అశోక్, రవి, భాస్కర్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.


బొడ్రాయి వద్ద పూజలో పాల్గొన్న ఎంపీపీ జ్యోతీమధుబాబు దంపతులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

**CHANGE OF NAME**
I KOTLA SUNITHA, W/O. KOTLA CHANDRA SHEKAR (Old Name) H.No.6-1-161/CS, Boyawada, Nalgonda Town & District in Pasport No.L6544388 I have changed my Name to JADALA SUNITHA, W/o. CHANDRA SHEKAR (New Name)

**WANTED**
★ రామకృష్ణ గ్రూపు (A.P, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషంట్ల సేవకు ఇంటి/వంటపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గం.ల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5వేలు కమీషన్. 9281452762, 9515108830.
NT-314474

**FLAT FOR SALE**
★ HAYATHNAGAR: Walkable Distance, Vijayawada Highway, Beside Bus Stop, Sup. Luxurious 3 BHK Flats, Ready to move, 2 side 30' Rd. Ph: 9247326642 / 9849801477.
NT-314488

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
(గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.

| | | |
|---|---|---|
| నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635 |
| హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638 |
| మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638 |


కోదాడ రూరల్ : దాతలను సన్మానిస్తున్న మార్కెట్ కమిటీ మాజీ చైర్‌పర్సన్ సుధారాణి

## అన్నదానం అభినందనీయం

- మార్కెట్ కమిటీ మాజీ చైర్‌పర్సన్ సుధారాణి

కోదాడ రూరల్, డిసెంబర్ 14 : మాలధారులకు నిత్యాన్నదానం అభినందనీయమని కోదాడ మార్కెట్ కమిటీ మాజీ చైర్‌పర్సన్ బుర్రా సుధారాణి అన్నారు. గురువారం పట్టణ పరిధి హుజూర్‌నగర్ రోడ్డులోని సన్నిదానంలో దాత పొట్ల నాగూచౌదరి, యమున, ఐనాల సుబ్బారావు, అరుణ దంపతులు మాలధారులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా దాతలను ఆమె సన్మానించారు. కార్యక్రమంలో బుర్ర పుల్లారెడ్డి, నిర్వాహకులు గాలి శ్రీనివాస్‌నాయుడు, బర్మావత్ సీతారామ్‌సింగ్, ఆమినాబాద్ సర్పంచ్ ఎం.కోటేశ్వర్‌రావు దంపతులు, రవి, కందిబండ మోహన్‌రావు, రంగారావు, పట్టా నాగరాజు, కంచుకొమ్ముల వెంకన్న పాల్గొన్నారు.

### ఇరుముడి పూజలు

మేళ్లచెర్వు : మండల కేంద్రంలోని అయ్యప్ప దేవాలయంలో అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలువురు అయ్యప్ప మాలధారులు ఇరుముడి ధరించి శబరిమలకు బయల్దేరి వెళ్లారు. దాతల సహకారంతో భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో వెంకట్‌రెడ్డి, సాంబయ్య, కొండలు పాల్గొన్నారు.

## పోస్టల్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

- ఏఐజీడీఎస్ సబ్ డివిజన్ సభ్యుడు నజీరుద్దీన్

నడిగూడెం, డిసెంబర్ 14 : పోస్టల్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఏఐజీడీఎస్ (ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్ యూనియన్) సబ్ డివిజన్ సభ్యుడు షేక్ నజీరుద్దీన్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని పోస్టాఫీస్ ఎదుట తపాలా ఉద్యోగుల ధర్నా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తమ సమస్యలు పరిష్కరించకపోతే కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో దున్నా వీరబాబు, దుర్గా ప్రసాద్, అహ్మద్ షరీఫ్, ఉప్పలయ్య, పుల్లయ్య చౌదరి, శరత్, రామనర్సయ్య పాల్గొన్నారు.


నడిగూడెం పోస్టాఫీస్ వద్ద నిర్వహిస్తున్న ధర్నాలో మాట్లాడుతున్న ఏఐజీడీఎస్ సబ్ డివిజన్ సభ్యుడు నజీరుద్దీన్

## చిరు ధాన్యాలపై రైతులకు అవగాహన

అనంతగిరి, డిసెంబర్ 14 : మండలంలోని చనుపల్లిలో సిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం చిరు ధాన్యాల సాగు, వినియోగంపై రైతులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాగులు, కొర్రలు, జొన్నలు, సజ్జలు, సాములు, ఉలువలు, ఆరికల సాగులో మెళకువలను రైతులకు వివరించారు. అనంతరం ఫౌండేషన్ చైర్మన్ మొలుగూరి గోపి మాట్లాడుతూ.. ప్రజలు తమ ఆహారంలో చిరు ధాన్యాలను చేర్చడం ద్వారా ఆరోగ్యవంతులుగా జీవించవచ్చని తెలిపారు. ప్రతి రైతు తన వ్యవసాయంలో కొంత భాగం చిరు ధాన్యాల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో రైతులు యేలేటి వెంకటేశ్వర్‌రెడ్డి, బీమారెడ్డి, నాగయ్య, కృష్ణారెడ్డి, నర్సిరెడ్డి, సత్యనారాయణరెడ్డి, శివారెడ్డి, నాగిరెడ్డి పాల్గొన్నారు.


చిరుధాన్యాలపై రైతులకు వివరిస్తున్న సిరి ఫౌండేషన్ చైర్మన్ గోపి

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం

మోతె, డిసెంబర్ 14 : మండల కేంద్రంలో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ మెట్టు అలివేలు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎంపీ నిధుల నుంచి మంజూరైన రూ.5 లక్షలతో రోడ్డు పనులు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ దోసపాటి రాములు, గురిజాల వెంకన్న, ఇండ్ల జయమ్మ, వెంకటేశ్వర్లు,, బొల్లం నారాయణ, నర్సయ్య, ఆంజనేయులు, సాలయ్య, వెంకన్న, చిరంజీవి, రామ్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి, హనుమారెడ్డి, శ్రీకాంత్ పాల్గొన్నారు.


సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన సర్పంచ్ అలివేలు

## వర్దాపురం ఉప సర్పంచ్ చెక్ పవర్ రద్దు

మఠంపల్లి, డిసెంబర్ 14 : మఠంపల్లి మండలంలోని వర్దాపురం గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ బి.శంకరయ్య చెక్ పవర్‌ను రద్దు చేసినట్లు ఎంపీడీఓ జానకిరాములు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అభివృద్ధి పనులకు సంబంధించిన ఎంబీల చెక్కులపై సంతకాలు చేయనందు వల్ల డీఎల్‌పీఓ పర్యవేక్షణలో విచారణ జరిపిన అనంతరం చెక్ పవర్ రద్దు చేసి తాత్కాలికంగా ఎంపీఓకు చెక్ పవర్ కల్పించినట్లు వెల్లడించారు.